Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:5(1), May: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd May 2022
Publication Date:10th June 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.05.20.5

# మానవీయ,అభ్యుదయ భావ వీచిక "గాథ"

**డా.జి. వెంకటలక్ష్మి**
**అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ తెలుగు**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల**
**ఇబ్రహీంపట్నం**

తెలుగు సాహితీలోకంలో కవి శివారెడ్డిగా సుపరిచితులైన కె.శివారెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా ,కార్మూరువారి పాలెం ఆగష్టు 6 ,1943 లో జన్మించారు .తెలంగాణ రాష్ట్రం లోని వివేకవర్ధిని కళాశాలలో 1967 లో ఆంగ్ల ఉపన్యాసకులుగా వీరు జీవనాన్ని ప్రారంభించి 1999 లో ప్రధానాచార్యులుగా పదవీవిరమణ చేశారు. 1973 రక్తం సూర్యుడు తో మొదలైన వీరి కవితాప్రస్థానం నిరాటంకంగా నాలుగు దశాబ్దాలపాటు కొనసాగుతూనే ఉంది . 1974 లో "రక్తం సూర్యుడు "కవితా సంపుటికి ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు ,1990 లో "మోహనా! ఓ మోహనా !కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు ఇంకా అనేక బహుమతులు ,సత్కారాలు వచ్చి కవిగా వీరి కీర్తిని మరింత ఇనుమడింపచేశాయి .వీరి కవితా సంపుటాలు హిందీ ,ఇంగ్లీష్ ,తమిళం ,కన్నడ భాషల్లోకి అనువదించబడ్డాయంటే వాటి విశిష్టత ,ప్రాముఖ్యం ద్యోతకమవుతుంది .విదేశాల్లో సైతం తెలుగు కవితా సౌరభాలను వెదజల్లారు . శివారెడ్డి గారు తన కవిత్వంలో అభ్యుదయ భావాలు,భావుకత ,ఆర్ద్రత ,సామాజికాంశాలను సమపాళ్లలో మేళవించుకొని ,మానవీయ దృక్పథంతో కవితా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు .వీరి కలం నుండి జాలువారిన కొన్ని కవితా పుష్పాలు 2013 లో "గాథ"గా రూపుదిద్దుకున్నాయి . దీనిలో 107 కవితలున్నాయి.వీటిలో 11 లండన్ పర్యటనలో రాసినవి ,2 అనువాద కవితలు ,మిగిలినవి సామజిక ,మానవీయ ,అభ్యుదయ కోణంతో రాసినవి ఉన్నాయి .

గాథ " సంపుటం లోని 107 కవితలను స్థూలంగా ఆరు రకాలుగా వర్గీ కరించ వచ్చు. అవి (1) కవి యొక్క ఆత్మీయతా ముద్రను వ్యక్తం చేసేవి (2) ఆశావహ దృక్పధాన్ని వ్యక్తం చేసేవి (3) కవి భావుకతను తెలిపేవి (4) రాజ్య హింస పట్ల నిరసన వ్యక్తి పరచేవి (5) సామ్రాజ్య వాద దృక్పథాన్ని తెలిపేవి (6) సామాజిక స్పృహ / మాన వీయ దృక్పథాన్ని వ్యక్తం చేసేవి. మొత్తానికి ఈ కవితా సంపుటం లోని కవితలన్నింటిని పరిశీలించి శివారెడ్డి గారిలోని? బహు ముఖాలుగా కవిత్వీకరించ బడిందని చెప్పుకోవచ్చు.

'లాలి పాట', 'ఏం చేస్తున్న వురా ! ' అశాంతి తాండవం', 'తోట', ఏదో ఒకటి ''బహుశ' మొదలైన కవితల్లో శివా రెడ్డి గారి ఆత్మీయ ముద్ర స్పష్టంగా గోచరిస్తుంది.. "మూత పెట్టి నట్టుండటం /ఇష్టముండదు" , శబ్దాన్ని మాటల్ని రానివ్వండి యదే చ్ఛగా /... అన్న '' లాలి పాట" కవితా పంక్తుల్లో కవి స్వేచ్ఛను కోరుకుంటున్న తీరు కనిపిస్తోంది. కవి హృదయంలోని అశాంతి, అలజడి , ఆందోళనకు అక్షర రూపమే "అశాంతి తాండవం" కవిత. శివారెడ్డి గారు లండన్ లో ఉన్న రోజుల్లో ఆయన ఆర్ద్రత , ఆవేదనా పూరిత అనుభవాలకు అక్షర రూపం కల్పించిన కవితలు తోట', " ఏదో ఒకటి''. ఒక్కణ్ణే/ ఒంటరిగా గదిలో, పర దేశంలో/ ఏ కదలికా లేదు, ఏ శబ్దమూ లేదు / నిరంతరం తన్లో తనే పాడుకునే ప్రకృతి / ఎలా ఇలా మూగదయి పోయింది/....ఏకాకి తనం మనిషి సహ జాతం గాదు/నిశ్శబ్దం మనిషికి అలంకరణ కాదు' అంటారు. స్తబ్దంగా ఉండటం నచ్చదు కవికి. ఒంటరితనాన్ని భరించలేక ఏదో ఒకటి జరగాలి అంటారు. ఏదో ఒక ఘటన భళ్లున బద్ద లవ్వాలి / ఇంతటి చావు ప్రశాంతత మనకి నచ్చదు' అంటారు.వాన చినుకు రాలి ఎండిన మోడు కూడా ఎలా చిగురి స్తుందో చని పోయి నట్టున్న బతుకు కూడా ఒక్క

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:5(1), May: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd May 2022
Publication Date:10th June 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.05.20.5

సారి బ్రతుకుతుంది అంటారు కవి 'ఇవ్వాళ' అనే కవితలో. నిన్న ఏమయినా గానీ, రాత్రి ఎట్టున్నా గానీ ఇవ్వాళ, ఈ పొద్దుటి పూట..... అంటూ రేపటి కోసం చిగురించే ఆశ ను, పరితపించే హృదయాన్ని ఆవిష్కరిస్తాడు. " ఇన్ని ఓటముల తర్వాత / ఇన్ని ద్రోహాల నష్టాల తర్వాత కూడా / అతను తుపాకిని వదల్లేదు, ఎక్కడో చిరు దీపం వెలుగు తూనే వుంది అంటారు, "ఇంకా ' అనే కవితలో. "కొత్త సమస్య ఎదురయి నప్పుడల్లా | కొన్ని క్షణాలు మరణించడం మంచిది / మరణ మొక కామా గా / తిరిగి జీవన వాక్యాన్ని / లిఖించడం మంచి దనే మాటల్లో, ఆశావాహ దృక్పథం కనిపిస్తుంది. "నిన్నటి కంటే ఇవ్వాళ లోకం / యతోధిక ఆనందంతో అందంతో అలరారుతుంటే- / ఇవ్వాళ కూడా బతికుండటం" ఆనందంగా పరమోత్సాహంగా ఉందంటారు శివారెడ్డి గారు.

అడుగంటి పోతున్న మానవ సంబంధాలు, క్రూరము, దయా రహితమైన , పరుషమైన మాటలతో ఎదుటి వారి హృదయాన్ని గాయ పరిచేలా ప్రవర్తించ వద్దని చెప్పే సందర్భంలో " ముఖం లేని ముఖంతో / శవాలు తగలడు తున్న స్మశానపు నోటితో మాటాడొద్దు " అన్న పంక్తుల్లో కవి భావుకత కనిపిస్తుంది. లండన్ నగరంలో సామాజిక /వర్గ విభజన పాటించ కుండా ఇళ్ళన్నీ వరుసగా ఉన్నాయని చెబుతూ " ఇళ్లన్నీ వరసనే - సముద్ర పొడ్డున / పెంగ్విన్ పక్షుల్లా- అన్నీ అంటున్న పంక్తుల్లో కవి భావుకత గోచరిస్తుంది. 'దూకితేనే" అనే కవితలోని " నీ చుట్టూ పేరుకున్న/ మంచు నిశ్శబ్దాన్ని బద్దలు గొట్టి ...అన్న పంక్తుల్లోని "మంచు నిశ్శబ్దం " ; క్రమ క్రమంగా మంగా " అనే కవితలో 'సుదీర్ఘంగా సాగుతున్న నాద మేదో/ శిలాజ మయి పోయింది" అనడంలో, "ఇన్నాళ్ల తర్వాత" అనే కవితలో_"అన్నం కూడా మల్లె చెట్టై విర బూస్తుందనడం లో, " వియోగమొక్కటే అనే" కవితలోని " గాల్లో గిరికీలు కొడుతున్న పిట్ట / నీటి భుజం మీద వాలాలని ప్రయత్నం" అన్న పంక్తుల్లోని ' నీటి భుజం' మాట, "గది పద్యం"లోని కవితలో "మనిషుంటే గది బతికిన గది అవుతుందనడం లో, లేకుంటే చనిపోయిన కాఫీ కప్పు అవుతుం దనడంలో కవి లోని భావుకతా హృదయం కనిపిస్తుంది. ఇంకా "నర్తనం" అనే కవితలో " -చెరువు మొత్తం / పాత యిరానీ హోటల్లోని టీకప్పుల్లా / కొద్దిగా ఆవిర్లు కమ్మి పరమ రమణీ యంగా /- అన్న మాటల్లో, "దేవుణ్ణి చని పోనీయండి " అనే కవితలో - "మట్టి నుంచి వేరయిన మట్టి / మట్టిని కలవటానికి సిద్ధంగా ఉంది/... అన్న మాటలు శివారెడ్డి గారి భావుకత కు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

రాజ్య ముంటుంది / రాజ్య హింస వుంటుందని తెలిసీ/ రాజ్య ముఖం మీద / గుద్ద గలి గిన వాడే నేటి హీరో.../ అంటూ "ఎదుర్కోవడం" అనే కవితలో రాజ్య హింస మీద గల వ్యతిరేకతను, నిరసన ను వ్యక్తం చేస్తారు శివారెడ్డి గారు. ఇదే సందర్భంలో... ఒకానొక దేశంలో/ఒకానొక సందర్భన్ /నిరసించటమే ఎదుర్కోవటమే / వీర కార్యమౌతుంది...". మరో సందర్భంలో " ఇప్పుడు " అనే కవితలో " ఏ కోశానా ఇంత తడి లేని ఎడారి ప్రపంచం మధ్య | రాజ్యహింస క్రౌర్య బీభత్స ప్రపంచం మధ్య | ఇమడలేక / చని పోనూ లేక/ ఇప్పుడెక్కువగా | పిల్లల ప్రపం తిరుగుతూ ఉంటాను... అంటారు. "పెద్దపల్లి- అనే కవితలో కూడా శివారెడ్డి గారికి గారు "రాజ్యహింస' గురించి ప్రస్తావించారు. ధిక్కార స్వరాన్ని వినిపించారు.ఇంకా " ఇక్కడ", "పేకువయ్యే సరికి", 'గ్లూమ్' మొదలైన కవితల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక ధోరణి కనిపిస్తుంది. " దోచుకున్న దేశం గదా/ దోపిడి తెలిసిన దేశం గదా/ ఇప్పటికీ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:5(1), May: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd May 2022
Publication Date:10th June 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.05.20.5

వివక్షని పకడ్బందీగా అమలు చేస్తున్న దేశం గదా....అని అంటారు " ఇక్కడ" అనే కవితలో.రాజ్య కాంక్ష ఉండాలే గాని/ విస్తరణ కాంక్ష ఉండాలే గానీ/ఎన్ని దేశాల్నైనా మింగొచ్చు / అంటారు "పేకువయ్యే సరికి" అనే కవితలో.ఇలా కవి సామ్రాజ్యవాద సిద్ధాంతాలపై తమదైన రీతిలో స్పందించారు.

ఇక చివరగా సామాజిక స్పృహ, మానవీయ అంశాల మియానికి వస్తే "ఎవరితో అయితే మాత్రం/ అంత కటువుగా వుండటం అవసరమా ! / ఎండు పుల్ల పుటుక్కున విరిచినట్టు .... అంటారు. అలాగే "ఎవరితో మాటాడినా ఒక ఆకు మీంచి నీటి చుక్క జారి మరో ఆకు మీద పడ్డట్టుండాలి" అంటారు. 'శక్తి స్వరూపిణి" అనే కవితలో " ఆమె వండుతుంది / వాళ్లు తింటారు / తిని బహుశా / మనుషులై బతుకుతారు. "ఇలానేనా మనం మాట్లాడు కోవాల్సింది / కాట్లాడు కోవాల్సింది / ........ఎందుకు పురుగులు లుక లుక లాడుతున్నాయి/ కళేబరాలు కళేబరాలుగా మాటలు ఎందుకు గట్టి పడుతున్నాయి, కుళ్ళి పోతున్నాయి... అంటారు " కవిత నాలుగు" లో. ఇపుడీ ఆధునిక అటవీ ప్రాంతంలో/ శిలా సదృశ మానవ సీమలో / కరకు కత్తుల మార్గంలో / నెగ్గుకు రావటానికి /ఇంత స్థైర్యాన్ని పొందటానికి / మానవ సారాంశ తురీయమైన దాన్ని-దేన్నో/మాకు ప్రసాదించండి అంటున్నారు శివారెడ్డిగారు "ప్రార్ధన" అనే కవితలో. ఇంకా మనిషి / మారుతున్న మార్పుల్లో మార్పయినా రావాలి / లేదా మరణించాలి.... " అంటూరు "మెలకువ లాంటి" కవితలో. "పిల్లలే కాదు " ' కవితలో _" పిల్లలే కాదు/ పెద్దాళ్ళు దూర మౌతారు / ఉండాల్సిన పద్ధతిలో మనం ఉండకపోతే... అంటూ అంతరించి పోతున్న మానవ సంబంధాలను గూర్చి ఆవేదనను వ్యక్తం చేస్తారు.

ఇంకా ఈ కవితా సంపుటిలో కొన్ని అనువాద కవితలతో పాటు తెలంగాణ ఉద్యమం ఉద్ధృతంగా సాగుతున్న రోజుల్లో ఒక రోజు తెలంగాణ బంద్ నాటి పరిస్థితిని "బంద్"అనే కవితలో కళ్లకు కట్టినట్టుగా ఆనాటి జీవన స్థితిని వివరించారు. అదే విధంగా "జయ శంకర్ "అనే కవితలో 'జయ శంకర్ లాంటి వాళ్లను చరిత్ర నిర్మిస్తుందని../ జయ శంకర్ మాష్టారు ఒక కవి, కర్మ యోగి అని స్తుతించారు . పుట్టి పెరిగింది పల్నాడు, ఆంధ్రా ప్రాంతమైనా ఉద్యోగ రీత్యా స్థిర పడింది హైదరాబాద్ లో కాబట్టి ఈ గడ్డపై మమకారంతో తెలంగాణ స్థితిని కూడా తమ "గాథ"లో ప్రస్తావించిన సమన్వయ వాదిగా కనిపిస్తారు. మొత్తానికి శివారెడ్డి గారి "గాథ" కవితా సంపుటి వారి లోని బహు ముఖీనమైన అభివ్యక్తిని కవిత్వీకరించడంలో నూటికి నూరు పాళ్లు సఫలీకృత మైందని చెప్ప వచ్చు.